క్లుప్తంగా

కార్మికుడి కుటుంబానికి చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

గోదావరిఖని/కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థలోని పారిశుధ్య విభాగంలో కార్మికుడిగా పనిచేసిన కాకతీయనగర్‌కు చెందిన అయిల సందీప్‌కుమార్ గతేడాది చెత్త తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. విద్యుత్‌శాఖ నుంచి రూ.5లక్షల పరిహారం చెక్కును మృతుడి భార్య పావనికి ఆదివారం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ చేతుల మీదుగా ఏడీఈ శ్రీనివాస్ అందజేశారు. ఎమ్మెల్యే సతీమణి మనాలిఠాకూర్, కార్పొరేటర్ మహంకాళి స్వామి, నాయకులు కాల్వ లింగస్వామి, ఎల్లయ్య ఉన్నారు.

జాతరకు ఏర్పాట్లు



శుభ్రం చేయిస్తున్న పాలకవర్గ సభ్యులు

సుల్తానాబాద్‌రూరల్: సమ్మక్క–సారలమ్మ జాతర కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు పాలకవర్గ సభ్యులు తెలపారు. మండలంలోని నీరుకుల్ల గ్రామంలోని సమ్మక్క–సారలమ్మ జాతర జరిగే పరిసర ప్రాంతాలను శుభ్రం చేస్తున్నారు. గ్రామ పెద్దలు జాతర కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా దిష్టికుంభం

ఎలిగేడు: మండలంలోని లాలపల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో శ్రీమల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో దిష్టికుంభం ఘనంగా నిర్వహించారు. 15న సోమవారం ఉదయం స్వామివారి లగ్నపట్నం, 17న బుధవారం నాగవెల్లి పట్నం కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కమిటీ చైర్మన్ గుర్రం మల్లారెడ్డి తెలిపారు. సర్పంచ్ సింగిరెడ్డి ఎల్లవ్వ, నాయకులు సామ రాజేశ్వర్‌రెడ్డి, బద్దం తిరుపతిరెడ్డి, తిరుమల్‌రెడ్డి, కల్లెం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు సన్మానం

ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట పంచాయతీ కార్మికులు చేస్తున్న సేవలను గుర్తించి ఆదివారం అంగడిబజార్‌లో కాంగ్రెస్ యువ నాయకుడు దుగ్గం రాజ్‌కుమార్ వారిని సన్మానించి, రూ.5వేలను నగదు అందజేశారు. గ్రామాల్లో పరిశుభ్రతను కాపాడేది పారిశుధ్య కార్మికులేనని, వారు చేస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుంచాలని కోరారు. మాజీ సర్పంచ్ బాలుసాని పర్శరాములుగౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ పోల్సాని పుల్లారావు పాల్గొన్నారు.

పోచమ్మ బోనాలు



కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్‌లో ఆదివారం ముదిరాజ్ కులస్తులు పోచమ్మ బోనాలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగ పోచమ్మతల్లి గుడికి వెళ్లి మొక్కులు చెల్లించారు.

పెద్దమ్మతల్లి బోనాలు



మంథని: మండలంలోని కాకర్లపల్లిలో పెద్దమ్మతల్లి బోనాలను యాదవులు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా పెద్దమ్మ గుడికి చేరుకున్నారు. అనంతరం బోనాలు సమర్పించారు. యాదవ సంఘం నాయకులు కన్నెబోయిన కుమారస్వామి, ఓదెలు, కొమురయ్య, వెంకటేశ్, కత్తయ్య, గట్టయ్య, రాజయ్య, సదానందం పాల్గొన్నారు.

గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి



సుల్తానాబాద్: పట్టణంలోని గాంధీనగర్ నివాసి పబ్బతి నీతారెడ్డి తన ఇంటి ముందు ప్రభుత్వం గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని వేసిన ముగ్గు ఆకట్టుకుంది. ఆదివారం భోగి పండుగ సందర్భంగా ప్రత్యేకంగా ఆమె వేసిన ముగ్గు చూపరులను ఆకట్టుకుంది.



అమేయం.. గోమయం



- దేశీయ ఆవు పేడతో గోఆధారిత ఉత్పత్తుల తయారీ
- పర్యావరణ పరిరక్షణపై అవగాహన
- గోమాత, ప్రకృతిని కాపాడుకుందామని పిలుపునిస్తున్న అర్చన

పెద్దపల్లిరూరల్: గోఆధారిత ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ లభిస్తోంది. రసాయనాలు, సైడ్ ఎఫెక్టులు లేకపోవడంతో వీటిని వాడే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. పురాణాల్లో గోవుకు విశేషమైన స్థానం ఉండడం, సంస్కృతి, సంప్రదాయాలను అనుసరించి గోమాతను పూజించడంలో, వాటి ఉత్పత్తులకూ డిమాండ్ పెరిగింది. వీటి ఉత్పత్తులపై ఆసక్తి పెంచుకున్న పెద్దపల్లి పట్టణంలోని భూంనగర్‌కు చెందిన కర్రె అర్చన గోమయం ఉత్పత్తుల తయారీ నేర్చుకుంది. స్వచ్ఛమైన సహజ దేశీయ ఆవుపేడ ఉత్పత్తులు వాడి పర్యావరణాన్ని, గోమాతను, ప్రకృతిని, సంప్రదాయాల్ని కాపాడుకుందాం అని పిలుపునిస్తూ, గోమయం ఉత్పత్తుల గురించి అందరికీ అవగాహన కల్పిస్తున్నారు అర్చన.

ధూప్‌స్టిక్ తయారీతో మొదలై..



- పూజ సమయంలో వినియోగించే ధూప్‌స్టిక్‌ను ఆవు పేడతో తయారు చేయాలనే ఆలోచన అర్చనను గోమయ ఉత్పత్తుల తయారీ వైపు నడిపించింది. ఆవు పేడతో ధూప్‌స్టిక్ తయారు చేయడం నేర్చుకున్న ఆమె మదిలో ఇంకా ఇతర ఉత్పత్తులను సాధించడమెలా..అనే ఉత్సుకత మొదలైంది. ఈ విషయం గోసంరక్షణకు పాటుపడే ఆర్‌ఎస్‌ఎస్, విశ్వహిందూ పరిషత్ వారికి తెలియడంతో వారి సహకారంతో గోమయ ఉత్పత్తులపై అన్నోజిగూడలో శిక్షణ ఇప్పించారు. గోమయం, మూత్రం కాకుండా మరిన్ని మూలికలతో పలురకాల సామగ్రిని తయారు చేసే విధానంపై అవగాహన పెంచుకుంది. ఆమెకు గోమయ వస్తువుల ఉత్పత్తిపై ఉన్న ఆసక్తిని గుర్తించిన గోసంరక్షక్, గోశాల ఫెడరేషన్ ప్రతినిధులు ఆవుపేడ, మూత్రం కోసం ఇబ్బంది పడొద్దనే ఆలోచనతో ఓ ఆవును బహూకరించారని అర్చన తెలిపారు.



గోమయం ఉత్పత్తుల గురించి అవగాహన కల్పిస్తున్న కర్రె అర్చన (ఫైల్)

గోఆధారిత ఉత్పత్తులివే..

- పంచగవ్య ప్రమిదలు, సాద ప్రమిదలు, కప్పుసాంబ్రాణి, గోమయ పిడకలు, గోదంత్ మంజన్, అగర్‌బత్తి, జపమాల, ధూప్‌స్టిక్, మస్కిటోకాయిల్, అమృతధార, ఆవు నెయ్యి వత్తులు, రేడియేషన్ చిప్ తయారీ చేసి వినియోగదారులకు 'వశిష్ట గోమయ ఉత్పత్తులు' పేరిట విక్రయిస్తున్నారు. ఇల్లు, ఆఫీసుల్లోనూ పూజా, ప్రార్థన, ధ్యానం చేసుకోవడానికి అనుకూలమైన గోమయం, మూలికలు సహజ సాంబ్రాణితో తయారు చేసిన సంబ్రాణి కప్పులు ప్రశాంతమైన వాతావరణాన్ని సృష్టిస్తాయి.

గోమయంతో ప్రకృతికి మేలు



రెండున్నర ఏళ్లుగా గోమయం ఉత్పత్తులు తయారు చేస్తున్నాను. గోఆధారిత ఉత్పత్తులు వినియోగిస్తే ప్రకృతికి మేలు జరుగుతుంది. జనవరి 22న అందరూ గోమయంతో తయారు చేసిన ప్రమిదలు వెలిగించండి. గోమయ పిడకలు ఇంట్లో పాజిటివ్ ఎనర్జీ వాతావరణాన్ని సృష్టిస్తాయి. గోదంత్ మంజన్‌తో పిప్పిపండ్ల సమస్య, నోటి దుర్వాసన పోతుంది. అమృతధార జలుబు, దగ్గు సమస్య నియంత్రణకు పనిచేస్తుంది. ఎలాంటి రసాయనాలు లేకుండా తయారు చేయడంతో సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. గోమయం ఉత్పత్తులు కావాల్సిన వారు 79953 02134 నంబర్‌ను సంప్రదించగలరు.

– కర్రె అర్చన, పెద్దపల్లి

ఆర్జీ-3 అధికారుల సంఘం పదవికి నామినేషన్



నామినేషన్ అందజేస్తున్న నాగేశ్వర్‌రావు

రామగిరి: ఆర్జీ-3, ఏపీఏ డివిజన్ అధికారుల సంఘం ఉపాధ్యక్ష పదవికి ఓసీపీ-2 ప్రాజెక్టు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఈటీ నాగేశ్వర్‌రావు నామినేషన్ వేశారు. సింగరేణిలో అధికారుల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగా నామినేషన్ పత్రాలను జీఎం ఎస్.సుధాకర్‌రావుకు అందజేశారు. ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి, ఓసీపీ-2 ప్రాజెక్టు అధికారి కుర్మా రాజేందర్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



కాల్వశ్రీరాంపూర్: మండలంలోని వెన్నంపల్లిలో తాటికంటి సమ్మయ్య అనే కౌలు రైతు వరికుప్ప అగ్నిప్రమాదంలో కాలిపోయింది. ఈ విషయం వాట్సాప్ గ్రూపుల్లో చూసిన కరీంనగర్‌లోని చిగురుమామిడి వాట్సాప్ గ్రూపు సభ్యులు ఆదివారం బాధిత రైతుకు రూ.21వేల నగదు అందజేశారు. సర్పంచ్ కాసం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ జట్టి దేవేందర్, ఉపసర్పంచ్ బీసగోని రమేశ్‌గౌడ్, నాయకులు తొట్ల శ్రీనివాస్, కారుకూరి శంకరయ్య, నారాయణ, ఈర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

భోగి సంబరం



కోల్‌సిటీ: రాజలక్ష్మి కాలనీలో భోగి మంటలు



మంథనిలోని సుభాష్‌నగర్‌లో..



గోదావరిఖని: భోగి మంట ప్రారంభిస్తున్న చందర్



గోదావరిఖనిటౌన్: భోగి వేడుకల్లో వాకర్స్



కాల్వశ్రీరాంపూర్: చిన్నారులకు భోగి పండ్లు

సంక్రాంతి అంటేనే సంబరాల పండుగ అంటారు. ఆదివారం భోగి పండుగ సందర్భంగా జిల్లావ్యాప్తంగా ప్రజలు వేకువ జామున నిద్రలేచి ఇంటి ముందు నీరుచల్లి రంగుల రంగుల ముగ్గులు వేశారు. వాటి మధ్య గొబ్బెమ్మలను ఉంచి పూజలు చేశారు. చిన్నారులకు భోగి పండ్లతో స్నానాలు చేయించి పండుగను ఘనంగా జరుపుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్



జ్యోతినగర్: భోగి వేడుకల్లో పట్టణ ప్రజలు



పెద్దపల్లిరూరల్: పెద్దబొంకూర్‌లో..

క్రీడలు స్నేహానికి వారధిగా నిలుస్తాయి



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

పాలకుర్తి: దైనందిన జీవితంలో క్రీడలు స్నేహానికి వారధులుగా నిలుస్తాయని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. ఆదివారం పాలకుర్తి మండలం ఈసాలతక్కళ్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో మాజీ జెడ్పీటీసీ పొన్నం రామలింగం గౌడ్ స్మారకార్థం నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీల కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు గడ్డం వంశీతో కలిసి పాల్గొన్నారు. రామలింగంగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పోటీ నిర్వాహకులు పొన్నం సంతోష్‌గౌడ్, సతీశ్‌గౌడ్, సరితగౌడ్ పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు

గోదావరిఖని: స్థానిక గంగనగర్‌లోని రంగనాయకస్వామి ఆలయంలో రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం



బహుమతి అందిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్/సుల్తానాబాద్‌రూరల్: క్రీడలతో శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంటారని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. ఆదివారం పట్టణంలోని గొల్లపల్లిలో, మండలంలోని రేగడి మద్దికుంటలో ముగ్గుల పోటీ, క్రికెట్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు. సింగిల్‌విండో చైర్మన్ మహిపాల్‌రెడ్డి, ఎంపీటీసీ రాజమణి, మాజీ సర్పంచులు ప్రకాష్‌రావు, అన్నయ్యగౌడ్, యూత్ కాంగ్రెస్ మాజీ పార్లమెంట్ అధ్యక్షుడు వరప్రసాద్, కుమార్ కిషోర్, మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి, కిరణ్ సాయి, దుర్గప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయస్థాయి క్రీడాకారుడికి సన్మానం

ఎలిగేడు: ఇటీవల ఇంటర్నేషనల్ రూరల్ గేమ్స్ క్రికెట్ చాంపియన్‌షిప్ క్రికెట్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్‌మెడల్ సాధించిన మండల కేంద్రానికి చెందిన కాంపెల్లి సాయిప్రశాంత్‌ను ఎమ్మెల్యే విజయరమణారావు ఆదివారం సన్మానించారు. మండలంలోని శివపల్లిలోని ఆయన స్వగృహంలో సన్మానించారు. ఎలిగేడు సర్పంచ్ భూర్ల సింధూజ, సుల్తాన్‌పూర్ సర్పంచ్ అర్షనపల్లి వెంకటేశ్వర్‌రావు, ఎలిగేడు ఉపసర్పంచ్ కోరుకంటి వెంకటేశ్వర్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, భూర్ల వెంకటసత్యం ఉన్నారు.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు



కమాన్‌పూర్: ముగ్గుల పోటీల్లో పాల్గొని బహుమతి అందుకున్న విజేతలు



ఓదెల: విజేతకు బహుమతి ప్రదానం



రామగుండం: బహుమతి అందజేస్తున్న జెడ్పీటీసీ

కమాన్‌పూర్: మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో పుప్పాల తిరుపతి జయంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. గెలుపొందిన విజేతలకు బహుమతి అందజేశారు.

రామగుండం: పాలకుర్తి జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో అబాది రామగుండంలోని శివాలయంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన మహిళలకు బహుమతులు అందజేశారు.

ఓదెల: మండలంలోని జీలకుంటలో షణ్ముఖ అగ్రిటెక్ శివశక్తి గ్రూపు ఆఫ్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఆదివారం నిర్వహించారు. విజేతలకు బహుమతి అందజేశారు.

క్రీడాకారులకు అభినందన



అభినందిస్తున్న ఐఏఎస్ నరహరి

పాలకుర్తి: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో పతకాలు సాధించిన కరాటే క్రీడాకారులను ఆదివారం మధ్యప్రదేశ్ స్పోర్ట్స్ విభాగం ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి (ఐఏఎస్) అభినందించారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా కరీంనగర్ చాప్టర్ ఆధ్వర్యంలో ఎస్‌జీఎఫ్ పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయిలో 12 బంగారు పతకాలు, జాతీయ స్థాయిలో కాంస్య పతకంతో పాటు 10మంది బెస్ట్ ఫైటర్ అవార్డు సొంతం చేసుకున్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా కరీంనగర్ చాప్టర్ కోఆర్డినేటర్ తగరపు శంకర్, సీనియర్ కరాటే మాస్టర్లు వడ్డెపల్లి సురేశ్, కరాటే శ్రీనివాస్, పసునూటి శంకర్, మంథని నాగరాజు, బోయపోతు రాము, సురభి అవినాష్, లక్ష్మణ్ ఉన్నారు.

జెడ్పీచైర్మన్ పరామర్శ

రామగిరి: మండలంలోని కల్వచర్లకు చెందిన బూస భూమయ్య, రేండ్ల రామయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాలను ఆదివారం జెడ్పీ చైర్మన్ పుట్ట మధు పరామర్శించారు. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు జాపతి శేఖర్, నాయకులు బూరుగు రాజుగౌడ్, బూస కనకయ్య, భానుగౌడ్ ఉన్నారు.

హిట్ అండ్ డ్రైవ్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి



ఆందోళన చేస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

గోదావరిఖని: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హిట్ అండ్ డ్రైవ్ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని రామగుండం ఏరియా మోటార్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో స్థానిక ఫైలాన్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ప్రభుత్వం స్పందించి చట్టాన్ని విరమించుకోవాలని కోరారు. నాయకులు నరేశ్, రవికుమార్, ఖలీం, అఖిల్, ఫజల్, ఆసిఫ్, సలీం, తాజ్‌ఖాన్ పాల్గొన్నారు.

కనుల పండువగా గోదారంగనాథుల కల్యాణం



రామగుండం: కల్యాణంలో ఎమ్మెల్యే దంపతులు



పెద్దపల్లిరూరల్: కోదండ రామాలయంలో..



సుల్తానాబాద్‌లో..

పెద్దపల్లిరూరల్/సుల్తానాబాద్/రామగుండం/జూలపల్లి/జ్యోతినగర్/గోదావరిఖనిటౌన్/ధర్మారం/రామగిరి/కమాన్‌పూర్/కాల్వశ్రీరాంపూర్/మంథని/ఎలిగేడు: జిల్లావ్యాప్తంగా ఉన్న పలు ఆలయాల్లో ఆదివారం గోదారంగనాథుల కల్యాణం కనుల పండువగా జరిగింది. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా కల్యాణం నిర్వహించారు.

సంక్షిప్త వార్తలు

కోదండ రామాలయంలో స్వచ్ఛభారత్

గోదావరిఖనిటౌన్: అయోధ్య రామ మందిరంలో 22న ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా ప్రధాని పిలుపు మేరకు ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్ ఆధ్వర్యంలో శ్రీకోదండ రామాలయంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు.

మల్లన్న ఆలయంలో భక్తజన సందోహం

కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లిలోని శ్రీపర్వతాల మల్లికార్జునస్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. భక్తులు పట్నాలు వేసి బోనాలు చెల్లించి స్వామివారి మొక్కులు చెల్లించారు.

కబడ్డీ పోటీలు

ముత్తారం: మండలంలోని పోతారంలో సర్పంచ్ నెత్తెట్ల మహేందర్ యువకులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతి అందజేశారు. ఉప్పు హరీశ్ జట్టు ప్రథమ, ఊట్ల వెంకటేశ్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి. ఉపసర్పంచ్ నరేందర్, ఆర్గనైజర్ వెంకట్రాజం పాల్గొన్నారు.

ఎడ్లబండి పోటీలు



పెద్దపల్లిరూరల్: మండలంలోని రాఘవాపూర్‌లో ఆదివారం (కాట్రేవుల) ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించారు. పోటీలను సర్పంచ్ ఆడెపు వెంకటేశం, ఎంపీటీసీ తోట శ్రీనివాస్ ప్రారంభించారు. విజేతలకు బహుమతి అందజేశారు.

33మంది యూత్ సభ్యుల రక్తదానం



మంథని: మండలంలోని కన్నాల శ్రీవేంకటేశ్వర యూత్ ఐదో వార్షికోత్సవం సందర్భంగా యూత్ ఆధ్వర్యంలో గ్రామంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. 33మంది యూత్ సభ్యులు రక్తదానం చేశారు. ఆర్జీ-3 జీఎం సుధాకర్, యూత్ అధ్యక్షుడు సంతోష్, ఉపాధ్యక్షుడు కృష్ణకాంత్ ఉన్నారు.